# ప్రాణదాతకు అక్కినేని గండపెండేరం



తాను అనారోగ్యం పాలైనప్పుడు జీవితంపై ఆశ వదులుకున్న సమయంలో మానసిక స్థైర్యాన్ని కలిగించి, పునర్జన్మ ప్రసాదించిన వైద్యునికి సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు గండపెండేరం తొడిగి కృతజ్ఞత చాటుకున్నారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న అక్కినేని తాజాగా డెట్రాయిట్‌లో తెలుగు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంతో తనకున్న అనుబంధాన్ని ఆయన వివరించారు. "1974లో డెట్రాయిట్‌లోనే నాకు గుండె శస్త్రచికిత్స జరిగింది. 1988లో మరోసారి జరిగింది. ఈ సమయంలో కేరళకు చెందిన డాక్టర్ గంగాధరన్ నాలో మానసిక స్థైర్యాన్ని నింపారు. ఇప్పుడిలా ఉన్నానంటే ఆయనే కారణం" అని పేర్కొన్నారు. అనంతరం అక్కినేని.. గంగాధరన్, ఆయన కుటుంబసభ్యుల్ని సత్కరించారు.

– వాషింగ్టన్ నుంచి న్యూస్‌టుడే ప్రతినిధి